




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 26, డిసెంబర్, 2025




# అన్నా అంటే ఉన్నా అంటాడు

### పేరాయిగూడెం అభివృద్ధిని కీలక మలుపు తిప్పిన యువనేత

అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్ ) - అభివృద్ధి పథకాలకు ప్రాణం పోసిన యువ నాయకుడు ఆయన. బరిలో దిగితే కథనరంగంలో కత్తి తిప్పే యోధుడిగా నిలుస్తాడు. రాజకీయాల్లో నిబద్ధత, ధైర్యం, ప్రజాసేవ పట్ల అంకితభావం ఆయన వ్యక్తిత్వానికి ప్రతీకలుగా నిలిచాయి.ఎదురుగా నిలబడి ప్రశ్నించే ధైర్యం కలిగి ఉన్న ఆయన, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎన్నో మార్గాలను ఆవిష్కరించాడు. విద్య, ఆరోగ్యం, పల్లెల అభివృద్ధి, యువత ప్రోత్సాహం వంటి రంగాల్లో తనదైన ముద్ర వేసుకున్న హరిబాబు, ఈరోజు పేరాయిగూడెం ప్రజల గుండెల్లో స్థానం సంపాదించాడు. కీలక నేతగా గుర్తింపు పొందిన ఆయనకు రాజకీయ రంగంలో అనుభవం మాత్రమే కాదు, అంకిత సేవా ధోరణి కూడా ఉంది. ఎన్నోమందికి రాజకీయ ఓనమాలు నేర్పిన ఈ సమర్ధుడిని ప్రజలు సొంత మనిషిగా చూడటం సహజం. తన తండ్రి మిండా సత్యనారాయణ అప్పటి కాంగ్రెస్ నేత నారాయణరాజు అనుచరుడిగా మంచి పేరు.

2లో

- 5%ఉన్న రోడ్డు లను 60% వరకు మార్చిన అభివృద్ధి ప్రదాత
- బరిలో దిగితే కథనరంగంలో కత్తి తిప్పే యోధుడు...
- ఎదురునిలబడే ధైర్యం కనుమరుగు...
- జిల్లా నాయకత్వానికి మిండా హరి బాబు కీలకనేతగా గుర్తింపు...
- ఎంతోమందికి రాజకీయ ఓనమాలు నేర్పిన సమర్ధుడు....
- ప్రజాదరణ కలిగిన యువ నాయకుడు ఈ మిండా హరి బాబు

# వాజపేయి స్మరణలో పరుగులు తీసిన ఖమ్మం

- ఘనంగా అటల్ జీ శతజయంతి వేడుకలు
- ఖమ్మంలో ఉత్సాహంగా సాగిన 2కే రన్
- దేశాభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడు వాజపేయి



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): భారత రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసిన ధ్రువతార, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి 100వ జయంతి (శతజయంతి) ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ఖమ్మం నగరం ఘనంగా నివాళులర్పించింది. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని నగరంలో భారీ 2కే రన్ ర్యాలీని నిర్వహించారు. దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడి ఆశయాలను స్మరిస్తూ, యువతలో స్ఫూర్తిని నింపే లక్ష్యంతో సాగిన ఈ కార్యక్రమం నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంది.

6వ పేజీలో...



2లో

# మనుషులు ప్రేమ ఆప్యాయలతో జీవించాలి

### మధిర క్రిస్మస్ వేడుకల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

మధిర, సూర్య మేజర్ న్యూస్ : క్రిస్మస్ పండగ సందర్భంగా గురువారం మధిర నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన మధిర పట్టణంలోని ఆర్. సి. యం.చర్చ్ మరియు మండల పరిధిలోని బయ్యారం చర్చిలో జరుగుతున్న క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు.

## నాచేపల్లి లో క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాచేపల్లి గ్రామంలో పరలోకపు గవిని ప్రార్థన మందిర ఆవరణలో స్థానిక సంఘ కాపరి పాస్టర్.వి. డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో సంఘ పెద్ద కాలపంగు బాబురావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా మౌనిక ఌ/శ్రీ నాగేశ్వరరావు, ఉప సర్పంచ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముంద్రా నాగ ప్రసాద్ సంఘ సభ్యుల మధ్య కేక్ కట్ చేసి క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు సంఘ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం చాక్లెట్స్,స్వీట్స్ పంచారు. అనంతరం 9వ వార్డు నెంబర్ కాలపంగు బేబీ భర్త బాబు,సంఘ సభ్యులు గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్ లకు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు,నాయకులు మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, గారపాటి లక్ష్మీనారాయణ, చిలకల లింగయ్య,బండి శ్రీను,గట్టిగుండ్ల విజయ్,బండి వెంకటేష్ ,గట్టిగుండ్ల వెంకన్న, గాలిబు, సురేందర్ నాగరాజు,తిరుపతిరావు, రమేష్, స్వర్ణలత, లక్ష్మి, సంజీవరావు, భరత్, రాఘవ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ రేషన్ కార్డులను వెంటనే అందించాలిమంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి వినతి పత్రం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులను వెంటనే అందించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మోటాపురం సోసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు కోరారు.కోదాడ లో గురువారం జరిగిన కార్యక్రమంలో కృష్ణారావు ఆధ్వర్యంలో మంత్రి ని కలిసి వివిధ సమస్యల పై వినతి పత్రం అందించారు. కొంత మంది కి రేషన్ కార్డులు మంజూరైనప్పటికీ రేషన్ ఇవ్వటం లేదని ఫిర్యాదు చేశారు. గ్రామాలలో కార్డులకు ఈ-కేవైసీ లేకపోవటం వలన కార్డుదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని...వెంటనే అధికారులే ఈ-కేవైసీ ని చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అదే విధంగా బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు కూడ అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బిషప్ హౌస్‌లో క్రిస్మస్ సంబరం

### సామాజిక సామరస్యానికి విందు వేదిక!



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ప్రేమ, కరుణల ప్రతిరూపం ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని నగరంలోని కరుణగిరి బిషప్ హౌస్ గురువారం రాత్రి ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలు, తేనీటి విందు సామాజిక సామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. ఈ వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. బిషప్ , ఇతర క్రైస్తవ మత పెద్దలతో కలిసి ఆయన కేక్ కట్ చేసి పండుగ సంబరాలను పంచుకున్నారు. అనంతరం దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. లోక రక్షకుడైన క్రీస్తు చూపిన శాంతి మార్గం సర్వమానవాళికి ఆదర్శమని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తరపున క్రైస్తవ సోదరులందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.సందడిగా బిషప్ హౌస్‌విద్యుత్ దీపాల అలంకరణలు, క్రిస్మస్ కేరల్స్ మధ్య బిషప్ హౌస్ ప్రాంగణం కోలాహలంగా మారింది. ఈ తేనీటి విందులో పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు పాల్గొని ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పరస్పర ఆలింగనాలతో, చిరునవ్వులతో సాగిన ఈ వేడుక కరుణగిరిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# అన్నా అంటే ఉన్నా అంటాడు





మొదటి పేజీ తరువాయి

తదుపరి తనయుడు తండ్రి అడుగు జాడల్లో రాజకీయ ఓనమాలు.సేవే ప్రధాన కర్తవ్యం పది మంది మంచే నా లక్ష్యం అనే విషయాన్ని మిండా హరిబాబు ఎక్కడ విస్మరించలేదు.2013 లో వార్డు మెంబర్,ఉప సర్పంచ్ 2018 ఎన్నికల్లో మరో సారి ఎంపీటీసీ గా గెలుపు తన ప్రతి గెలుపు ప్రజాబలం స్పష్టంగా తనవైపే చూపే విధంగా ఉందనే చెప్పవచ్చు. ప్రజాదరణ కలిగిన నాయకుడిగా ఆయన ప్రతిరోజు ప్రజలతో కలిసిమెలిసి, వారి సమస్యలను విన్నవించి పరిష్కారం చూపించడంలో ముందుంటారు.ప్రజల ఆవశ్యకతలు తెలుసుకొని, దానిని అమలు పరచడమే తన జీవిత ధ్యేయమని చెప్పే ఈ యువ నేత, పేరాయిగూడెం అభివృద్ధికి భవిష్యత్తు శక్తిగా నిలవబోతున్నాడు.ప్రజల సంక్షోభాలను, అభివృద్ధి ఆశలను తన వ్యక్తిగత లక్ష్యంగా మార్చి, ప్రజాదరణ పొందిన యువ నాయకుడిగా మిండా హరిబాబు నిలిచాడు. ప్రజల సేవ పట్ల అంకితభావంతో ప్రజల మద్దతు గెలుచుకున్న ఈ నాయకుడు పేరాయిగూడెం అభివృద్ధికి కొత్తదారిగా మారి, ప్రజల ఆశలు నెరవేర్చడంలో ముందుంటారు ప్రజల సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే, ప్రజల సంక్షోభాలను తమ బాధగా భావించి ముందడుగు తీసే ఒక కొత్త తరహా నాయకుడిగా రూపొందింది. ప్రజల సేవ, అభివృద్ధి ప్రేరణగా మార్చి, ప్రతి సమస్యకు పరిష్కారం చూపి, ప్రజల హృదయాల్లో చిరకాల స్థానాన్ని పొందారు. ఈ నేపథ్యంలో మిండా హరిబాబు పేరాయిగూడెం ప్రాంతానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొని వచ్చి, ప్రజల మంచి కోసం అంజాన కృషి చేస్తున్నారు.ఆయన చేసే మంచి నడిపే నాయకత్వ ధోరణి ఎలా ఉంటుందంటే భవితరాలకి స్ఫూర్తిదాయకం.ప్రస్తుత రాజకీయ వ్యవస్థకు మార్గదర్శి నిత్యం ప్రజశ్రేయస్సు రహదారులు అభివృద్ధి,మౌలిక సదుపాయాలు కల్పనా ఆయన నైజాం.ఇటువంటి ప్రజాదరణ కలిగిన నేత అరుదుగా ఉంటారు ఈ మిండ హరి బాబు నీ ప్రజలు కాపుడుకుంటే ప్రజల జీవన విధానాన్ని ఆయన వదిలే ప్రసక్తే లేదని పెద్దల అభిప్రాయాలు. కరోనా సమయంలో మిండా హరిబాబు చేసిన సేవలు వర్ణనాతీతం. సొంతవారే ముట్టుకొని సమయంలో చనిపోయిన మృతదేహాలను ఒక టీం ద్వారా భుజాలపై మోసి పదుల సంఖ్యలో ఖననం చేసిన తీరు ఇప్పటికీ మరణించిన వారి కుటుంబాలు మిండా హరిబాబు నీ గుండెల్లో పెట్టుకున్నాయి. 2016లో అప్పటి వరకు ఎవ్వరికీ రాని ఆలోచన మంచికైన చేడుకైన నీటి వసతి ట్యాంకర్ ద్వారా కల్పించాలి అని ట్రాక్టర్ ట్యాంకర్ తయారు చేపించి స్వచ్ఛందంగా ట్యాంకర్ నీటిని పంపిణీ చేసి అప్పట్లో అందరిచేత భేష్ అనిపించుకున్న మిండా హరిబాబు.అదే దోరణిలో 26సార్లు ఆంధ్ర తెలంగాణా లో సుదూర ప్రాంతాలకు వెళ్లి రక్త దానం చేసి ప్రాణాలు కాపడి సేవ భావంలో తనకు సాటిలేదనిపించారు.భవిష్యత్తు తరాలకు మిండా హరి బాబు సేవ దృక్పధం,మంచిలో ముందుండే తత్వం,అభివృద్ధి లో వెనుకదని నైజాం,తన ప్రాంత అభివృద్ధి,ప్రజశ్రేయసూ కోసం పట్టువదాలని విక్రమార్కుడీల మిండా హరి బాబు వెన్నంటే ఎప్పటికీ నిలబడటం తథ్యం అంటున్న ప్రజానీకం. ప్రజా ఆశీర్వాదం,నాయకుల సహకారం ద్వారా ఈ సారి జరగబోయే స్తానీక సమరంలో ఉన్నత స్థానాలకు చేరాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.





# మనుషులు ప్రేమ ఆప్యాయలతో జీవించాలి







### మధిర క్రిస్మస్ వేడుకల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** క్రిస్మస్ పండగ సందర్భంగా గురువారం మధిర నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన మధిర పట్టణంలోని ఆర్. సి. యం.చర్చ్ మరియు మండల పరిధిలోని బయ్యారం చర్చిలో జరుగుతున్న క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ప్రభువు ఆశీర్వాదాలు ఉండాలని మంచి జరగాలని కుటుంబాల బాగా ఎదిగి పిల్లల మంచిగా చదువుకొని గొప్ప పేరు సాధించాలని కోరారు. మనమందరం ఫాదర్ తో ప్రార్థన చేయించుకొని ఇక్కడ నుంచి బయలుదేరుతాం... కేవలం ప్రార్థన చేయించుకొని బయలుదేరటమే కాదు ప్రభు ఏ సందేశాన్ని మానవాళి కోసం అందించారో ఆ సందేశాన్ని ఇతరులకు కోసం వారి ఇబ్బందుల నుంచి బయటపడేందుకు ఎలా జీవించాలో ప్రభువు జీవితం మనకు ఆదర్శం అన్నారు. ఒకరికి మరొకరు సహాయ సహకారాలతో జీవించేందుకు ప్రభు ఆశీస్సులు మనందరిపై ఉండాలని ప్రభువును ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలందరి క్షేమం కోసం ఈ అధికారం ఉపయోగపడే విధంగా మన ఆలోచనలు మన మార్గం ఉండేటట్లుగా ప్రభువు మనల్ని నడిపించాలని ఆ ప్రభువును కోరుకుంటున్నానన్నారు. 125 సంవత్సరాల చరిత్ర గల బయ్యారం చర్చ్ కు చేరుకున్న సోదరీ సోదరీమణులందరికీ స్నేహితులకు రాష్ట్ర ప్రజలకి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ప్రపంచవ్యాప్తంగా మనుషులు ప్రేమ ఆప్యాయతో జీవించాలని పాడిపంటలతో దేశం సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డా. ఏ కొండలరావు కాంగ్రెస్ పార్టీ మధిర పట్టణ, మండల అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా సూరంశెట్టి కిషోర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు చావా వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం క్రిస్మస్ పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు కొత్తగూడెం ఎదురుగడ్డ లోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆయనకు పూల బోకే అందించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిశెట్టి రాంబాబు, అనంతారం, గాంధీనగర్, అన్నారుపాడు సర్పంచులు కొర్సా రమేష్, బానోత్ మంగులాల్, బానోత్ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు తాటి అరుణ్ కుమార్, బానోత్ కిషన్, ఉసికల వెంకటేశ్వర్లు, మలకం వీరభద్రం, లాకావత్ లచ్చు నాయక్, గుగులోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఎస్‌జీఎఫ్) ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం లోని అంగన్వాడి కేంద్రంలో క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి వేడుకలను నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు, తల్లులకు అల్పాహారాన్ని, కేకును,చాక్లెట్స్ బిస్కెట్స్, అరటి పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి పల్లి సర్పంచ్ తాటి అనిత, మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ రమాదేవి, ఎస్ జీఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ చుంచ శ్రావణి, కళ్యాణ్, శ్రీదేవి, శ్రావణి, ఉమెన్స్ గిల్డ్ ప్రతినిధులు జ్యోతి రాణి, అంజలి, కళ్యాణి, అంగన్వాడి టీచర్లు పుష్ప, చిన్నాదేవి, ఎస్ జీఎఫ్ మెంబర్ సీహెచ్.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలిపించండి : రాపోలు భాస్కర్



**కొత్తగూడెం,సూర్య(మేజర్‌న్యూస్)–** రాష్ట్రంలో పనిచేస్తున్న 50 వేల మంది న్యాయవాదుల కోసం రక్షణ చట్టం అమలు చేయాలని సీనియర్ అడ్వకేట్, బార్ తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీలో ఉన్న రాపోలు భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి జరగాల్సిన కౌన్సిల్ ఎన్నికలు గత ఏడున్నర సంవత్సరాలుగా జరగకపోవడం శోచనీయమన్నారు. 2026 జనవరి 31 లోగా ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశాలతో గత్యంతరంలేక ఎన్నికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. 25 మంది కౌన్సిల్ సభ్యులు, అందులోనుండి చైర్మన్ ఎన్నుకున్నట్లయితే న్యాయవాదుల సంక్షేమం, దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న న్యాయవాదులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో అడ్వకేట్లకు రూ 25 కోట్లను ఇప్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని జూనియర్ న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, వారి సంక్షేమం, ఆర్థిక భద్రత కోసం నెలకు 5 నుండి 10 వేల వరకు స్టైఫెండ్ ఇవ్వాలని, ఇందుకోసం ప్రయత్నం చేస్తా అన్నారు. జూనియర్ న్యాయవాదుల నైపుణ్యాభివృద్ధి కోసం, హైదరాబాద్లో నా సొంత నిధులతో లీగల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి, నిరంతర శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి, కొత్త చట్టాలు, చట్టసవరణలు, ముఖ్యమైన కోర్టు తీర్పులపై, ప్రముఖ న్యాయవాదులు న్యాయమూర్తులతో సెమినార్లు అన్ని జిల్లాల కోర్టు సముదాయాల్లో నిర్వహించుటకు కృషి చేస్తానన్నారు. న్యాయవాదుల సంక్షేమం, ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్య బీమా పరిమితిని రూ 2 లక్షల నుండి రూ 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేదా స్థలాలు లేని ఆర్థికంగా వెనుకబడిన న్యాయవాదులకు ఇళ్లు, ఇల్లు స్థలాలు ప్రభుత్వం కేటాయించాలన్నారు. బార్ కౌన్సిల్ పరిపాలన పారదర్శకత కోసం ప్రతి 6 నెలలకు ఒకసారి ఆదాయ – వ్యయాలపై శ్వేతపత్రం విడుదల చేయడానికి కృషి చేస్తాను. 2019 నుండి నమోదు అయిన న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు, అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ రాని న్యాయవాదులు కూడా స్టాండింగ్ నిబంధన లేకుండా తగిన ఫీజుతో లబ్ధి పొందేలా కృషి చేస్తానన్నారు. 41ఏ లేదా బీఎన్‌ఎస్‌ఎస్ 35 యొక్క దుర్వినియోగం నియంత్రించేందుకు కృషి చేస్తానని భాస్కర్ పేర్కొన్నారు. నోటరీ నోటిఫికేషన్ విడుదల, నోటరీ అపాయింట్ మెంట్ కోసం కృషి చేస్తాని తెలిపారు. 60 సంవత్సరాలు దాటిన సీనియర్ అడ్వకేట్‌కు పెన్షన్ లేదా రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని,న్యాయవాదులందరికీ మరణానంతర లబ్ధిని 20 లక్షలకు పెంపుతోపాటు కాంగ్రెస్ పార్టీ 2019 ఎన్నికల మేనిఫెస్టోలో న్యాయవాదులకు ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయ వాదులు పోచ, తదితరులున్నారు.

## రామ్ నరసయ్యకు ఘనమైన నివాళులర్పించిన మునిగడప



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) –** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ నేతాజీ బస్తిలో సిపిఐ సీనియర్ నాయకులు రామ్ నరసయ్య మరణ వార్త తెలుసుకున్న సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు గురువారం ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ బస్తి శాఖ సెక్రెటరీ రామ్ రాకేష్ పెదనాన్న రామ్ నరసయ్య మరణం సిపిఐకి తీరని లోటు అన్నారు. రామ్ నరసయ్య ఆశయ సాధన కోసం మనందరం కృషి చేయాలని ఆయనకు ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ పార్థివ దేహాన్ని సందర్శించిన వారిలో ఉన్నదాసు గడ్డ శాఖ 1 కార్యదర్శి తొగరు నరేంద్ర కుమార్, నేతాజీ బస్తి కార్యదర్శి రామ్ రాకేష్, సీనియర్ నాయకులు తమ్మ ప్రేమ్ కుమార్, ఎస్.వి.రామారావు, వెంకట్ ,రామ్ రమేష్, రామ్ రాజు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ లాకావత్ లక్ష్మి



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)–** మండల కేంద్రం లోని పలు చర్చిలలో గురువారం నిర్వహించిన క్రిస్టమస్ వేడుకల్లో నూతన సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ మారగాని అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరీ సోదరీమణులకు పండగ శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు, ప్రసంగాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఏసుప్రభువు ప్రేమా, క్షమా, సేవ, వ్యక్తిగత నైతికతను పెంచి మానవత్వం విలువలను ప్రోత్సహించడం ద్వారా శాంతిని నెలకొల్పడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో సర్పంచ్ సుస్మిత



**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించుకుంటున్న క్రిస్మస్ వేడుకల్లో భాగంగా నూతన సర్పంచ్ వాసం సుస్మిత,వాసం శ్రీకాంత్ దంపతులు గురువారం మండల కేంద్రంలోని క్రైస్తవుల ఇళ్లల్లోకి వెళ్లి క్రైస్తవ భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా పరమ సునీల్ కుమార్ సంగీత దంపతులను ఆప్యాయంగా పలకరించి ఆడబిడ్డగా పండుగ పూట వారి ఇంటికి వెళ్లి క్రీస్తు పుట్టినరోజు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ శాంతికి మార్గదర్శకం ఏసుప్రభు బోధనలని క్రైస్తవ భక్తుడు సత్ప్రవర్తనతో సన్మార్గంలో నడవాలని అన్నారు. సేవ భావంతో జీవించాలని సహనం ఐక్యత ప్రేమతో నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించేలా ముందుకు సాగాలని భక్తులకు సూచించారు.

## ఏసు కరుణాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలి

### ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లందు ఆర్‌సి,సూర్య (మేజర్‌న్యూస్) –** ఏసుక్రీస్తు కరుణా కటాక్షలతో ఇల్లందు నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఆయన పట్టణంలోని పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ప్రజల్లో ఒకరిపై ఒకరికి ప్రేమానురాగాలు పెరగాలని ఆనాడు పరలోకం నందు ఉన్న ప్రభు సూచించారని, ఆయన సూచనలను అందరూ పాటిస్తూ ఆదర్శంగా ఉండాలని ఆయన కోరారు. సమాజంలో శత్రువులను కూడా ప్రేమించిన నాడే వారి పరివర్తనలో మార్పులు వస్తాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న పండగ క్రిస్మస్ అని, ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ పండుగను పేదలు సైతం ఎంతో ఘనంగా జరుపుకోవడం విశేషమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆయన సతీమణి లక్ష్మి, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, సామ్రాట్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామిశెట్టి జగన్నాథం, సుదర్శన్ కోరి, ఎల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో గురువారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించబడినది. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, చెనిగారపు శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు సిపిఐ శతవసంతోత్సవాలు

### ఉత్సావాలను సిద్ధమైన కార్యాలయాలు



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –** భారత గడ్డపై సిపిఐకి వందేళ్లు నిండిన సందర్భంగా జిల్లా వ్యాపితంగా పెద్దఎత్తున ఉత్సావాలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతోపాటు, మండల, పట్టణ కేంద్రాల్లో పెద్దఎత్తుని ఉత్సావాలు నిర్వహిస్తున్నామని, ఉత్సావాల సందర్భంగా ర్యాలీలు, సదస్సులు, జెండావిష్కరణలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో కొత్తగూడెం పట్టణంలో ఓల్డ్ డిపో సెంటర్ నుంచి పోస్టాఫీసు సెంటరు వరకు భారీ ర్యాలీ, రెడ్ షర్ట్ వాలంటీర్లతో కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సావాల సందర్భంగా పార్టీ కార్యాలయాలను విద్యుత్ దీపాలు, పార్టీ తోరణాలతో సుందరంగా అలంకరించామని తెలిపారు. జాతీయ స్థాయి ముగింపు ఉత్సావాలు ఖమ్మం నగరంలో జనవరి 18న పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు, ఐదు లక్షల మందితో భారీ బహిరంగసభ, ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. మండల, పట్టణ కేంద్రాలతోపాటు గ్రామాలు, బస్తీల్లో జెండావిష్కరణలు జరపాలని, అమరవీరుల స్థూపాలను అలంకరించి ఉత్సావాలు నిర్వహించి వారి త్యాగాలను స్మరించుకోవాలి పార్టీ శ్రేణులకు సూచించారు.

## విద్యుత్ ఎంప్లాయిస్ కాలనీలో ఘనంగా క్రిస్మస్ సంబురాలు

### కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణపరిధిలోని గట్టాయిగూడెంలో గురువారం క్రిస్మస్ పండుగ సందర్భంగా కాలనీవాసులందరూ ఘనంగా క్రిస్మస్ వేడుకలు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు బోధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకటరత్నం,లింగం చంద్ర రావు, సత్యనారాయణ, బంక మనోహర్,గంజి శ్రీను,కాంపాటి ఈశ్వర రావు, గోధుమల కిరణ్ , ఆవుకు ప్రకాష్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## వనమాను కలిసిన మండల సర్పంచ్‌లు మాలోత్ బలరాం నాయక్, శ్రీకాంత్ నాయక్



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని నంద తండా, ఎం కె నగర్ గ్రామపంచాయంతీలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించిన మాలోత్ బలరాం నాయక్, బాదావత్ శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావును కలిసి ఆశీర్వాదాలు తీసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా వనమా వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం వారి ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని, గ్రామంలో ఉన్న ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి సేవా దృక్పథంతో పనిచేయాలని, గ్రామంలో ఎటువంటి సమస్యలు ఎదురైన ముందుండి పనిచేయాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భాగవత్ శాంతి, మాజీ సర్పంచ్ మాలోతు లక్ష్మి, మాలోత్ శ్రీకాంత్, బొమ్మిడి శ్రీకాంత్, బాదావత్ సీతారాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం కారు ఢీ..

### ఒకరు మృతి..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని పెంట్లం గ్రామ శివారులో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం– కారు ఎదురెదురుగా ఢీ కొట్టడంతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. భాస్కరపురం నుండి వస్తున్న ద్విచక్ర వాహనం పెంట్లం గ్రామ శివారులో రాజాపురం నుంచి వస్తున్న కారుని ఎదురెదురుగా ఢీ కొట్టుకున్నాయి. ఈ క్రమంలో ద్విచక్ర వాహనంపై ఉన్న తండు వెంకటేశ్వర్లు (53) తీవ్రమైన గాయాలు అవటంతో 108 లో కోత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా వైద్యులు పరీక్షలు నిర్వహించి వెంకటేశ్వర్లు మృతి చెందారని తెలిపారు. . మృతుడు భార్య తన కూతురు వద్దనే పెంట్లంలో ఉంటున్నారు. వారిది స్వగ్రామం చంద్రుగొండ మండలం దామరచర్ల, ద్విచక్ర వాహనంపై భాస్కరపురం గ్రామంలో ఓ బాలుడు దుగ్గిరాల చరణ్ తేజ (12) లిఫ్ట్ క్రమంలో ప్రయాణించగా ప్రమాదంలో బాలుడికి గాయాల పాలయ్యాడు. సంఘటన స్థలాన్ని అన్నపురెడ్డిపల్లి పోలీసులు పరిశీలించి కారు ను పోలీస్ స్టేషన్ కి తరలించి దర్యాప్తు చేపట్టారు.

# ఆర్.సి.యం చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల వ్యాప్తంగా ఆర్.సి.యం, సిఎస్ ఐ, కృప మందిరం, పలు చర్చిలలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని విచారణ గురువులు సిద్దెల జేసు ప్రసాద్, ఇమ్మానుయేలు, డేవిడ్, జాషువాలు తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా అర్ధరాత్రి నుండి బుధవారం క్రిస్మస్ వేడుకలను వైభవోపేతంగా, భక్తిశ్రద్ధలతో పండుగ వేడుకలను జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విచారణ గురువులు జేసు ప్రసాద్ మాట్లాడుతూ నేడు దావీదు పట్టణమందు లోక రక్షకుడు జన్మించిన రోజున క్రీస్తు జన్మదిన మహోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకుంటారని తెలిపారు. ఏసుప్రభువు పశువుల పాకలో జన్మించి, సర్వ మానవాళి రక్షణ కోసం దివిని వీడి భూమికి వచ్చిన రోజున క్రిస్మస్ పండుగ జరుపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ ప్రశాంత, మహిత, దామరిస్, జ్యోతి రమ్మీ యానిమేటరు ప్రభాకర్, ఉపదేశులు కిరణ్, అంతోని, నాగేశ్వరరావు, రాములు క్రైస్తవ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అడ్ హక్ కమిటీలు మాత్రమే తెలంగాణలో ఉన్నాయి

### ఎవరికి వారు కమిటీలను ప్రకటించుకుంటే క్రమశిక్షణ చర్యలు

### టిడిపి రాష్ట్ర పార్టీ కార్యాలయం హెచ్చరిక

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అడ్ హక్ కమిటీలు మాత్రమే ఉన్నాయని, ఎవరికివారు ఇష్టానుసారంగా కమిటీలను ప్రకటించుకుంటే రాష్ట్ర పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని పార్టీ రాష్ట్ర కమిటీ హెచ్చరించింది. సంస్థ గతంగా రాష్ట్రస్థాయి పార్లమెంట్ మండల డివిజన్ గ్రామస్థాయిలో ఉన్న పార్టీ కమిటీలు అదేవిధంగా గతంలో అనేక కమిటీల అధ్యక్షులను రద్దు చేశారని రాష్ట్ర పార్టీ కార్యాలయం ప్రకటించింది. ప్రస్తుతం పార్లమెంట్ కమిటీలు మాత్రమే అమలులో ఉన్నాయని, రాష్ట్రంలో మండల, డివిజన్ కమిటీలు నియామకం కొరకు నియోజకవర్గం పరిశీలకులు ద్వారా ప్రతిపాదనలు మాత్రమే తీసుకోవడం జరిగిందని తెలిపింది. కమిటీల ఆమోదం కోసం జాతీయ అధ్యక్షులు వారికి పంపడం జరిగిందని, రాష్ట్రంలో మండల, డివిజన్ కమిటీల నియామకం ఎలాంటి అధికారికంగా ప్రకటన పార్టీ కార్యాలయం నుండి చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని స్థాయిలలో ఉన్న కమిటీల నియామకాలను కార్యాలయం అధికారికంగా ప్రకటిస్తుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ కమిటీలు నియమించినట్లు పలువురు నాయకులు ప్రకటనలు చేస్తున్నారని, అలాంటి ప్రకటనలు చెల్లవని తప్పుడు నియామక ప్రకటనలు చేస్తున్న నాయకులపై పార్టీ క్రమశిక్షణ చర్య తీసుకుంటుందని పేర్కొంది.

# ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు







### ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న క్రైస్తవ సోదర సోదరీమణులు

### క్రీస్తు పుట్టినరోజును పురస్కరించుకొని కేక్ కత్తిరించిన క్రైస్తవ మత గురువులు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని పలు గ్రామాల్లోని చర్చ్,క్రీస్తు ప్రార్ధనా మందిరాల్లో గురువారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సందడి నెలకొంది. క్రైస్తవ సోదర సోదరిమణులు బుధవారం రాత్రి నుంచే ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొనేందుకు చర్చ్ లకు అధిక సంఖ్యలో చేరుకున్నారు.మండల కేంద్రంలోని ఆర్సిఎం, సిఎస్ఐ, కల్వరి ఆదరణ, బిలీవర్స్, హోలిఫెయిత్ మినిస్ట్రీస్,పేంతికోస్ట్, మరనాత పలు ప్రధాన చర్చ్‌ల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. క్రైస్తవ మత పెద్దలు, గురువులు ప్రజలకు బైబిల్‌లోని వాక్యాలను,దైవ ప్రవక్త సందేశాలను వినిపించారు.ప్రతి వ్యక్తికి దైవచింతన ఉండాలని,పాపపరిహారం కొరకు దేవున్ని ప్రార్థించాలని తెలిపారు.ప్రార్ధనా మందిరాల్లో దేవునిపై విశ్వాసంతో క్షమాపణ వేడుకోవాలని కోరాలని, మనిషి చనిపోయిన పిదప పరలోక జీవితం ఉందనేది గుర్తించాలని,అక్కడ నిశ్చలంగా గడిపేందుకు భూమిపై భయభక్తులతో సన్మార్గంలో నడచుకోవాలని క్రైస్తవ గురువులు తెలిపారు.ప్రత్యేక ప్రార్ధనల అనంతరం ఏసుక్రీస్తు పుట్టినరోజును పురస్కరించుకొని చర్చ్ లో ఏర్పాటు చేసిన కేక్‌లను మత గురువులు, పెద్దలు కత్తిరించి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.పిల్లలు పెద్దలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సాహాల నడుమ క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ కొని ఆటోడ్రైవర్ దుర్మరణం

### ప్రమాద స్థలంలోనే మృతి చెందిన ఆటో డ్రైవర్ తగిరిష శివ

### ఆటో యు టర్న్ తీసుకుంటుండగా ప్రమాదం



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆటో డ్రైవర్ దుర్మరణం చెందిన ఘటన గురువారం తెల్లవారుజామున జూలూరుపాడు లో జరిగింది .ఈ రోడ్డు ప్రమాదంలో పాల్వంచ మండలం యానంబైలు కు చెందిన ఆటో డ్రైవర్ తగిరిష శివ(26)అనె యువకుడు ప్రమాదం జరిగిన ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. జూలూరుపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ పి శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాల్వంచ మండలం యానం బైలు గ్రామానికి చెందిన తగిరిష శివ అనే ఆటో డ్రైవర్ తాను నడుపుతున్న టిఎస్ 28 టి 6340 నెంబర్ గల ఆటో లొ కొత్తగూడెం నుంచి ప్రయాణికులతొ జూలూరుపాడు కు వచ్చిందని,ప్రయాణికులను దింపిన అనంతరం ఆటోలొ మృతుని అన్న (పెద్దమ్మ కొడుకు)దెబ్బెందుల రవి జూలూరుపాడు గ్రామంలోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో యు టర్న్ తీసుకునే క్రమంలో ఖమ్మం వైపు నుంచి కొత్తగూడెం వైపు వెళ్లే గుర్తు తెలియని వాహనం ఢీ కొందని తెలిపారు. ఈ ప్రమాదంలొ శివ అక్కడికక్కడే మృతి చెందాడని,ఆటో లో ఉన్న దెబ్బెందుల రవి రోడ్డు ప్రమాదంలొ శివ చనిపోయాడని జూలూరుపాడు పోలీసులకు, మృతుని తండ్రి తగిరిష వెంకట్రావు కి సమాచారం ఇవ్వడంతో వారు ప్రమాద ఘటనా స్థలానికి చేరుకున్నారని వెల్లడించారు. పోలీసులు స్థానికుల సహాయంతొ శివ మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారని,గుర్తుతెలియని వాహనం ఢీకొని తన కుమారుడు తగిరిష శివ మరణించాడని, గుర్తుతెలియని వాహనాన్ని పోలీసులు గుర్తించి తనకు న్యాయం చేయాలని మృతుడి తండ్రి తగిరిష వెంకట్రావు ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జూలూరుపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ పి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## ఆంతోటి పాల్ ఇంట్లో క్రిస్మస్ వేడుకలు

### పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు





చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– చుంచుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంతోటి.పాల్ ఇంట్లో జరిగిన క్రిస్మస్ వేడుకలలో డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్నతో కలిసి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగా సీతా రాములు మాట్లాడుతూ క్రిస్మస్ అనేది యేసు క్రీస్తు జన్మదినాన్ని గుర్తు చేసుకునే పవిత్రమైన పండుగని ఇది ప్రేమ, శాంతి, దయ వంటి విలువలను మనకు తెలియజేస్తుందని అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలి అనే గొప్ప సందేశాన్ని క్రిస్మస్ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో, సుజాతనగర్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగుల.అర్జున్ రావు,గడిపల్లి. కవిత,ఓబీసీ పట్టణ అధ్యక్షులు, జయప్రకాష్, జిల్లా సెక్రటరీ బొబ్బాల వెంకట్ యాదవ్,ప్రసాద్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### ముగ్గురి వ్యక్తుల నుండి రెండు బైకులు, నగదు స్వాధీనం

### ఎస్సై సాయి కిషోర్ రెడ్డి



దమ్ముపేట,సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని నాగుపల్లి గ్రామ శివారులో పేకాట స్థావరంపై దమ్ముపేట పోలీసులు గురువారం దాడి చేశారు. దీనిలో ముగ్గురు వ్యక్తులు దొరకగా వారి దగ్గర నుండి రూ.4900 లను, 52 పేక ముక్కలు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనపరచుకున్నట్లు యస్ ఐ సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. ఇంకా నలుగురు వ్యక్తులు అక్కడనుండి పరారిలో ఉన్నారని, ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. దమ్ముపేట మండల ప్రజలందరూ కూడా రాబోయే నూతన సంవత్సరం, సంక్రాంతి పండగల సందర్భంగా ఎవరు కూడా పేకాట, కోడిపందాల జూదస్థావరాలు నిర్వహించడం కానీ, ఆడటం కానీ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఇప్పటివరకు గత మూడు సంవత్సరాల నుండి వివిధ జూద క్రీడల్లో దొరికిన 80 మంది వరకు ముందస్తు బైండోవర్ కేసులు కూడా నమోదు చేశమన్నారు. కావున దమ్ముపేట మండల ప్రజలందరూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

## దశ-దిశ కార్యక్రమం పాల్గొన్న "రాందాస్ నాయక్", "కోనేరు చిన్ని"



సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్) – సుజాతనగర్ సొసైటీ అధ్యక్షులు మండే హనుమంతరావు తల్లి దశ-దిన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తగూడెం క్లబ్ సెక్రటరీ, లయన్ కోనేరు పూర్ణచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ స్టేట్ జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రవి రాంబాబు, గుగులోత్ కృష్ణ,విగ్నేష్ నాయక్, చింత నాగరాజు, కుటుంబ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులని ఆశీర్వదించిన కూసన వీరభద్రం



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని కే సి ఓ ఏ క్లబ్ లో గురువారం జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్న బాబుక్యాంప్ మాజీ ఎంపీటీసీ, టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీర భద్రం నూతన వధూవరులను ఆశీర్వదించారు.షేక్ ఆలం ప్రథమ పుత్రిక హలీం రిజ్వాన్ వివాహం మహమ్మద్ జమీరుద్దీన్ సాహెబ్ కుమారుడు మహమ్మద్ ముజాదిల్ అక్బర్ తో అంగరంగ వైభవంగా జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూసన వీర భద్రం వధూవరులను ఆశీర్వదించి మీ దాంపత్య జీవితం అన్యోన్యంగా సుఖ సంతోషాలతో నిండునూరేళ్ళు వర్ధిల్లాలని దీవెనలు అందించారు. ఈ కార్యక్రమములో హమీద్, సొంటి ఆనంద్, వాజిద్,రిజ్వాన్ తదితరులు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

## వాజపేయి స్మరణలో పరుగులు తీసిన ఖమ్మం

### ఘనంగా అటల్ జీ శతజయంతి వేడుకలు

### ఖమ్మంలో ఉత్సాహంగా సాగిన 2కే రన్

### దేశాభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడు వాజపేయి



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): భారత రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసిన ధ్రువతార, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి 100వ జయంతి (శతజయంతి) ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ఖమ్మం నగరం ఘనంగా నివాళులర్పించింది. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని నగరంలో భారీ 2కే రన్ ర్యాలీని నిర్వహించారు. దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడి ఆశయాలను స్మరిస్తూ, యువతలో స్ఫూర్తిని నింపే లక్ష్యంతో సాగిన ఈ కార్యక్రమం నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంది. అటల్ బీహార్ వాజ్పేయి శతజ ఉత్సవ సమితి అధ్యక్షులు దిద్దుకూరు వెంకటేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం వేదికగా ప్రారంభమైన ఈ 2కే రన్ ర్యాలీ ఒక పండుగ వాతావరణాన్ని తలపించింది. ఉదయాన్నే స్టేడియం వద్దకు చేరుకున్న వందలాది మంది యువకులు, విద్యార్థులు, రాజకీయ నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఆ ప్రాంతం కోలాహలంగా మారింది. వాజపేయి చిత్రపటాలతో, జాతీయ జెండాలతో అలంకరించిన ఈ ర్యాలీని ప్రముఖులు జెండా ఊపి ప్రారంభించారు. సర్దార్ పటేల్ స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ రన్ నగరంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ జిల్లా పరిషత్ సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు,తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, నల్గొండ జిల్లా ఇన్చార్జి మాజీ అధ్యక్షులు ఉదయ ప్రతాప్ తదితరులు వాజ్పేయి సేవలను గుర్తు చేశారు. అటల్ బిహారీ వాజపేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, ఆయన ఒక గొప్ప కవి, దార్శనికుడు, దేశ భక్తుడని కొనియాడారు. ఆయన ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో దేశం అణుశక్తి రంగంలో, రవాణా రంగంలో సాధించిన ప్రగతి అద్భుతమని వారు గుర్తుచేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలను అనుసంధానించేలా ఆయన చేపట్టిన పథకాలు నేటికీ దేశాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తున్నాయని అభివర్ణించారు.ర్యాలీ సాగినంత పొడవునా "అటల్ జీ అమర్ రహే" అనే నినాదాలతో ఖమ్మం వీధులు మారుమోగాయి. యువత పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వాజపేయి చూపిన క్రమశిక్షణ, దేశభక్తి, నిబద్ధతను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, అదే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటల్ బిహార్ వాజ్పేయి రాష్ట్ర సమన్వయ కన్వీనర్ జి.విద్యాసాగర్, సుబ్బారావు, నంబూరు రామలింగేశ్వర రావు, కొత్త వెంకటేశ్వరరావు, వీరెల్లి రాజేష్, సరస్వతి, రజినీ రెడ్డి, అనిత, అల్లిక అంజయ్య, జ్వాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుట్టల బజార్ క్యాథలిక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు








ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ : క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని స్థానిక గుట్టల బజారు విచారణ సెయింట్ జోసెఫ్ కోఒకేథడ్రల్ చర్చ్ ఖమ్మం పీఠం నందు క్రిస్మస్ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి . క్రీస్తు జన్మదినాన్ని జరుపుటకు భక్తులు వేలాదిగా అర్ధరాత్రి ప్రార్థనలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో విచారణ గురువులు శ్రీ తలపనేని అంతోని పండుగ దివ్య బలి పూజను సమర్పించారు . తన ప్రసంగంలో 2025 సంవత్సరాల క్రితం సమస్త మానవాళి రక్షణ కొరకై ఏసుప్రభు మరియమాత గర్భమున జన్మించి . ఈ లోకానికి వెలుగుగా అవతరించినారు . ప్రపంచ మంతట ఏసుక్రీస్తు జన్మదినమే కొనియాడుతున్న వేళ ఆ బాల యేసుని యొక్క దీవెనలు సమస్త జనులపై ఉండాలని ప్రార్థించారు . ప్రతి ఒక్కరూ ప్రేమ , దయ కనికరము క్షమా అనే గుణాలతో ఎదగాలని తెలిపారు . ప్రత్యేకంగా సంఘస్తులు యొక్క శ్రేయస్సు కొరకు ప్రార్థించారు . అదేవిధంగా ఈ పండుగను జరుపుకొనుటకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో సంఘస్తులు , కమిటీ సభ్యులు , సిస్టర్స్ , బ్రదర్స్ పాల్గొన్నారు .

## కూరాకుల పుల్లయ్యకు నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్, కూరాకుల నాగభూషణం యాదవ్



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం సోదరుడు కూరాకుల పుల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. గురువారం వారి స్వగ్రామం వి.వెంకటాయపాలెంలో జరిగిన దశదినకర్మ కార్యక్రమలలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంతోపాటు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొన్నారు. కూరాకుల పుల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కూరాకుల పుల్లయ్య లేని లోటు సోదరుడు నాగభూషణం కి, కుటుంబానికి తీరని లోటు అని, ఆ బాధ ఏమిటో స్వయంగా నేను అనుభవిస్తున్నానని విచారం వ్యక్తం చేశారు. వారు యాదవ సంఘానికి చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జి ఎం పి ఎస్ జిల్లా కార్యదర్శి తుపాకుల లింగయ్య, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్, మాజీ ఎంపీపీ బండి సత్యం యాదవ్, మాదుముంతల గంగరాజు పొదిలి యాదగిరి, లక్ష్మీ నరసింహారావు, జంగాల ఉపేందర్ యాదవ్ ఎర్రబోయిన చిన్న వెంకటయ్య యాదవ్, చిత్తారి పుల్లయ్య యాదవ్ వాకదాని కొండలరావు, మురళి యాదవ్ తదితర యాదవ బంధుమిత్రులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ జన్మదిన వేడుకలు




**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు వార్డుల్లో బిజేపి పట్టణ అద్యక్షుడు బానోత్ విజయ్ ఆద్వర్యంలో భారత మాజీ ప్రదాని అటల్ బిహారి వాజ్ పాయ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. అటల్ బిహారి చిత్రపటానికి పూలమాల వేసి బాజాపా నాయకులు ఘన నివాళ్ళులర్పించారు. ఈ సందర్బంగా మాజీ మండలాధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగస్వామి మాట్లాడుతూ దేశానికి వాజపాయ్ చేసిన సేవలను కొనియాడారు. భారత రాజకీయాల్లో సంయమనానికి, దూరదృష్టికి, జాతీయతకు ప్రతీకగా. కవిగా, వక్తగా, ప్రజాసేవకుడిగా ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వేంసూర్ మాజీ మండలాధ్యక్షులు జిల్లా కౌన్సిల్ సభ్యులు, వేంసూర్ వార్డ్ మెంబర్ పర్సా రాంబాబు, సుబ్రమణ్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద శివ యాదవ్, సాయి చంద్ర యాదవ్, ప్రసాద్, కార్తీక్ యాదవ్, పొన్నగంటి జోగారావు, పొన్నగంటి గోపిక, సందీప్, పాలకొల్లు రోజా రాణి, పాల్గొన్నారు

## వివిధ గ్రామాల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండలం లోని వివిధ గ్రామాలలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండలం లోని పలు చర్చిలలో తెల్లవారు జాము నుంచే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.మండలం లోని కోనాయిగూడెం గ్రామంలోని దేవుని పరిశుద్ధ మందిరములో స్థానిక సంఘ కాపరి పాస్టర్.వి.డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ,వార్డు సభ్యులు చెరుకుపల్లి వెంకటమ్మ లు కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ వడ్లమూడి వెంకటేశ్వర్లు(డేవిడ్ రాజ్) మాజీ ఉప సర్పంచ్ వడ్లమూడి నర్సయ్య, చెరుకుపల్లి రాజేష్, చెరుకుల్లి ఉపేందర్,కస్తాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.నాచేపల్లి బైరవునిపల్లి,మంగాపురం తండా, నేలకొండపల్లి,సుర్దేపల్లి, రాజేశ్వరపురం తదితర గ్రామాలలోని చర్చిలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## కూరాకుల పుల్లయ్య గారికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ..



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్..** రఘునాథపాలెం మండలం వివి పాలెం కూరాకుల పుల్లయ్య గారు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి దశదిన ఖర్మకు మాజీ మంత్రి పువ్వాడ అజేయ్ కుమార్ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి పుల్లయ్య గారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు.ఈ కార్యక్రమం లో మాజీ సుడా ఛైర్మన్ బచ్చు విజయ్, మాజీ వ్యవసాయ ఛైర్మన్ ఆర్జేసీ కృష్ణ, బి ఆర్ యస్ నాయకులు వున్నారు.

# ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు




**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ డిసెంబర్ 25 :** క్రిస్మస్ పర్వదినాన్ని పుష్కరించుకొని పట్టణంలో పలు చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మానవాళికి పిలుపునిచ్చారు ముందుగా పట్టణంలోని బేతేస్తా ప్రార్థన మందిరం కృప సత్య మందిరం టీజీఎం మినిస్ట్రీ చర్చ్, ఇమ్మానియేల్ బాపిస్టు చర్చ్ శాంతినగర్ లో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ఆయన ప్రసంగించి దైవజనులు అందరికీ ముందుగా కిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆయా చర్చిలలో కేకులు కట్ చేసి టిజియం చర్చి నందు వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావు సత్తుపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్ కల్లూరు మాజీ జడ్పిటిసి సభ్యులు లక్కినేని రఘు మేకల కృష్ణ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీ యువజన శాఖ మండల అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ కాటేపల్లి రజనీకాంత్ పెద్ద బోయిన మల్లేశ్వరరావు కొరకొప్పు ప్రసాద్ ముస్లిం మైనార్టీ మండల సదర్ సయ్యద్ రావుఫ్ పార్టీ నాయకులు రావి సూర్యనారాయణ వల్లభనేని రవి అజ్మీర జమలయ్య, బానోతు కృష్ణ చారుగుండ్ల సందీప్ శంకర్రావు పిచ్చిరెడ్డి, బుర్రి.నర్సింహా రావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు టైలర్ ప్రసాద్ దార్ల నరసింహారావు ఖమ్మంపాటి రమేష్ రాచప్రోలు రాజశేఖర్ ఏనుముల శివకంచ పోగు సురేష్ మౌర్య గౌరీ అదూరి కిరణ్ వెంగళ వెంకటేశ్వర్లు ఖమ్మంపాటి రమేష్ ( కార్ )గద్దల శంకర్రావు ఖమ్మంపాటి లక్కి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలెపు ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా చర్చిలలో స్వీట్స్ పంపిణీ



**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 25 :** మండల పరిధి చెన్నూరు గ్రామంలో గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నూరు సొసైటీ మాజీ అధ్యక్షులు పాలెపు రామారావు ఆధ్వర్యంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు గ్రామంలో గల అన్ని చర్చిలకు చెన్నూరు నూతన గ్రామ పంచాయతీ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు సమక్షంలో వారు ఉదయం స్వీట్స్ పంపిణీ చేశారు అనంతరం పాలెపు రామారావు మీడియాతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరము కూడా ప్రతి చర్చిలలో క్రిస్మస్ దినాన్ని పురస్కరించుకొని ఆయా చర్చిలలో మత గురువులకు పాస్టర్లకు స్వీట్స్ పంపిణీ చేయడం ఆనవాయితీ అని అన్నారు అనంతరం క్రైస్తవులు ఈ క్రిస్మస్ దినాన్ని ఘనంగా జరుపుకోవాలని కుటుంబంలో ప్రతి ఒక్కరూ కూడా శాంతి సమాధానాలతో జీవిస్తూ వారి జీవితాలలో ఎల్లప్పుడూ ఆ క్రీస్తు భగవానుడు ఉదయించాలని ఆయన కోరారు అంతే కాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో ఉండాలని ఆయన క్రీస్తు భగవానుడును కోరారు ఈ కార్యక్రమంలో నూతన గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు మాదల వెంకటయ్య శీలం రామిరెడ్డి జాల వెంకటకృష్ణ సంగెపు శ్రీనివాసరావు పాలెపు యువసేన గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాలెపు రామారావు అనుచరులు వివిధ చర్చిల పాస్టర్లు, మత గురువులు క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ మహిళలకు చీరల పంపిణీ





### ఎన్నికల మేనిఫెస్టో మాట నిలబెట్టుకున్న సర్పంచ్ హీరాలాల్..

### ముఖ్యఅతిదులుగా పాల్గొన్న సీఐ సాగర్, ఎస్సై గోపి..

సింగరేణి సూర్య మేజర్ సింగరేణి

**(కారేపల్లిడిశంబర్ 25)** సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ లో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్టియన్ మహిళలకు రాందాస్ అన్న చీరల కానుక పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ భానోత్ హిరాలాల్ అధ్యక్షతన క్రిస్టియన్ మహిళలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా చీరల పంపిణీ కా ం ్య ( క ్ వ ా న ి ని ర్వ వి ా ం చా ర ు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగాసాంగరేణి సిఐ నూనావత్ సాగర్ , ఎస్సై బైరు గోపీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలను క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ క్రిస్మస్ పండుగ యొక్క విశిష్టతను తెలియజేశారు.గ్రామ సర్పంచ్ హిరాలాల్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో క్రిస్టియన్ మహిళలకు చీరల పంపిణీ చేస్తానని మాట ఇచ్చానని ఇచ్చిన మాట ప్రకారం హామీని నెరవేర్చానని అలాగే నేను మాటల మనిషి కాదని చేతల మనిషిని భవిష్యత్తులో ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేరుస్తానని గ్రామ అభివృద్ధికినా సహాయ సహకారాలను అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అలాగే గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమ అనంతరం పాస్టర్ చే ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమాలను నిర్వహించి లబ్ధిదారులకు చీరల పంపిణీ క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ బిక్కులాల్,వార్డు మెంబర్లు ,గ్రామపంచాయతీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ భీముడు,మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్,గుగులోత్ భగవాన్దాస్,భుక్య సక్రియ,గూగులోత్ బాబు,ధర్మ,రాంబాబు, గుగులోత్ నాగవేణి,మోతిలాల్, నాగేష్, దిలీప్, జరపల సందీప్, తదితరులు పాల్గొన్నారు.అతిథులను సన్మానించిన సర్పంచ్ దంపతులు..చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కారేపల్లి సిఐ నూనావత్ సాగర్,ఎస్సై బైరు గోపీ లను సర్పంచ్ బానోత్ హీరాలాల్ దంపతులు శాలువాలతో సన్మానించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 26, డిసెంబర్, 2025

# ఖమ్మంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు






## పాల్గొన్న డా. తుమ్మల యుగంధర్

**ఖమ్మం, సూర్య బ్యూరో :** ఖమ్మం నగరంలో నిర్వహించిన క్రిస్మస్ ఆరాధన కార్యక్రమాల్లో డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు. జూ× చర్చ్, గ్రేస్ మినిస్ట్రీస్, బెరాకా చర్చ్, కల్వరి మినిస్ట్రీస్, ఎల్ షద్దాయ్ తదితర పలు ప్రార్థనా మందిరాలలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ, క్రీస్తు జన్మించిన ఈ పవిత్ర దినం క్రైస్తవులకు ఆనందం, ఆశ మరియు ప్రేమను పంచే రోజు అని పేర్కొన్నారు. యేసు క్రీస్తు బోధించిన శాంతి, సత్యం, సేవా భావాన్ని ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో అనుసరించాలని పిలుపునిచ్చారు. అలాగే చెడు వ్యసనాలను విడిచిపెట్టి, క్రీస్తు చూపిన మార్గంలో నడుచుకుంటూ సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రపంచంలో శాంతి నెలకొనాలని, సమాజంలో ప్రేమ, ఐక్యత పెరగాలని కోరుకుంటూ ఖమ్మం నగరంలోని క్రైస్తవ భక్తులందరికీ డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రత్యేక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు , తుంపాల కృష్ణ మోహన్ మరియు ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# స్థలాలు చూపించారు .... పట్టాలు ఇచ్చారు.... ఇళ్ళ నిర్మాణాలు
# పూర్తయ్యాయి ఇంటి నెంబర్లు మాత్రం కేటాయించడం లేదు




## డబ్బులు డిమాండ్ చేస్తున్నారు

## తుమ్మల యుగంధర్‌తో బాధితుల గోడు

**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్ :** మాకు స్థలాలు చూపించారు....పట్టాలు ఇచ్చారు.... ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇంటి నెంబర్లు మాత్రం కేటాయించడం లేదు, డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. అంటూ పువ్వాడ ఉదయ్ నగర్ కాలని బాధితులు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు , యువ నేత తుమ్మల యుగంధర్ ను కలిసి, తమ గోడు వెల బుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వీరనారి మహిళల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి మాట్లాడుతూ 2004 , 2009 లో పువ్వాడ ఉదయ్ కాలని లో పేదలకు , ప్రభుత్వ భూమిగా గుర్తించి192 సర్వేలో ఇళ్ల స్థలాలు వాటితో పాటు పట్టాలు కూడా కేటాయించారని తెలిపారు. 58 జీవో కింద క్రమ బద్ధకరించారని , ఈ నిరుపేదలు ఇళ్లు నిర్మించు కోవడంతో పాటు నివసించడం ప్రారంభించారని తెలిపారు. ఈనేపథ్యం లో ఇంటిహౌంబర్ల కు గాను పలు దఫాలు గా పంచాయితీ కార్య దర్శి కి దరఖాస్తులు చేసు కొన్నా ఫలితం కన్పించ లేదు. కార్య దర్శి డబ్బులు డిమాండ్ చేయడం , నిరుపేదల దగ్గర డబ్బులు లేకపోవడం మూలాన ఇప్పటి వరకూ ఇంటిహౌంబరు రాలేదని వివరించారు. పేదలము మేమూ డబ్బులు చెల్లించ లేము అని చెప్పినా, వినకుండా ఇప్పటి వరకూ ఇంటి నెంబర్లు కేటాయించ లేదని చెప్పారు. ఖమ్మం నగరం లో నివాసం ఉంటున్న రత్న కుమారి అనే మహిళ పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీలో సర్పంచ్, కార్య దర్శి అండ దండలతో 192 సర్వే నెంబర్ లోగల ప్రభుత్వానికి చెందిన 300 గజాల స్థలాన్ని ఆక్రమించుకున్నదని భూక్యా ఉపేంద్ర బాయి ఆరోపించారు. పైగా ఆ ఖాళి స్థలానికి ( ఎటు వంటి నిర్మాణం జరుగక పోయిన ) ఇంటి నెంబర్ 4బి 155 ను ( ఆసెస్ మెంట్ నెంబర్ 601 ) ఈ సంవత్సరం ( 2025 ) సెప్టెంబర్ 4 వ తేదీన మంజూరు చేశారని విమర్శించారు. కావునా దయతలచి ఈ విషయం లో తగిన న్యాయం చేకూర్చాలని కోరారు. సదరు మహిళ ఈ నిరుపేద లబ్ధిదారులకు ఈ స్థలం తనదేనంటూ నోటీసులు పంపుతూ భ్రాంతులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమెపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు . అదేవిధంగా సర్పంచ్, కార్య దర్శి ల పై చర్యలు తీసుకొనే అంశంలో ప్రభుత్వం కు నివే దించాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే కబ్జా అయిన ఆ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీన పరుచుకునేలా చూడాలని , అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో బాధితులు జోగు భాగ్యమ్మ , బత్తుల సుభద్ర , ఓర్సు రంగమ్మ , కాస బోయిన అలి వేలు మంగమ్మ , బత్తుల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థ అధినేత మండూరి నారాయణరావుకు శ్రద్ధాంజలి ఘటించిన మున్నూరు కాపు నాయకులు

**మధిర సూర్య మేజర్ :** మండూరి ధనలక్ష్మి మేడం భర్త లిటిల్ ఫ్లవర్ నారాయణరావు హఠాత్ మరణానికి చింతిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ నారాయణ రావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ మధిర నియోజకవర్గ మున్నూరు కాపు నియోజకవర్గ అధ్యక్షులు ఆధ్వర్యంలో వారికి శ్రద్ధాంజలి ఘటించిన మధిర నియోజకవర్గ మున్నూరు కాపు నాయకులు అనంతరం అధ్యక్షులు ఆళ్లకృష్ణ మాట్లాడుతూ మండూరి నారాయణరావు మధిరకు ఎనలేని సేవలు అందించి విద్య సంస్థకు తనదంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్నటువంటి వ్యక్తిగా మంచితనానికి మారుపేరుగా మున్నూరు కాపు ముద్దుబిడ్డగా నిలిచినారని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ మధిర టౌన్ అధ్యక్షులు నీలం వెంకటేశ్వర్లు మధిర మండల సెక్రెటరీ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు మధిర టౌన్ సెక్రెటరీ దేవిశెట్టి కృష్ణ లంకె మల్ల నాగేశ్వరరావు యన్నం శెట్టి అప్పారావు మాజీ కౌన్సిలర్ వీరశెట్టి



కృష్ణారావు దనిశెట్టి భాస్కరరావు వీరంశెట్టి సీతారామయ్య ఆళ్ళ శ్రీనివాసరావు లింగంశెట్టి శ్రీనివాసరావు మంచాల రమణ ఎక్కిటీల కృష్ణారావు మిరియాల కొండలరావు చిన్నం వెంకటేశ్వర్లు చిన్నం స్వామి శంకర్ శెట్టి వెంకటేశ్వర్లు ఆకుల స్వామి రామిశెట్టి నాగేశ్వరరావు పందేళ్ళపల్లి సూరిబాబు శంకర్ శెట్టి కోటి పసుపులేటి వెంకటేశ్వర్లు ఆది వెంకటేశ్వర్లు (పెద్దబ్బాయి) నల్లగొండ నరసింహారావు తోట సాయి వీర శెట్టి కాళేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ బైపాస్ నందు గల స్థానిక మోషే బేతస్థ స్వస్థత మినిస్ట్రీస్ చర్చ్ నందు ప్రత్యేక క్రిస్మస్ ఆరాధన కార్యక్రమాలలో పాల్గోన్న తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ,వారితో పాటు పాల్గొన్నారు. ప్రేమ, దయ, శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి ఆచరణీయమని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేందుకు దారి చూపుతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో క్రైస్తవుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయని, సామాజిక బాధ్యతను గుర్తు చేస్తాయని, క్రైస్తవ సోదరులు నిర్వహించే సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ పర్వదినం సందర్భంగా ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు కలగాలని, క్రైస్తవ సోదర, సోదరీమణులు ఆనందోత్సవాల మధ్య క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, వెంపటి రవి మరియు ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# యువరాజ్ జెంట్స్ షోరూమ్‌ను ప్రారంభించిన కమర్తపు , కాటంనేని దంపతులు






**ఖమ్మం :** ఇల్లందు క్రాస్ రోడ్ నందు యువరాజ్ జెంట్స్ షోరూమ్ ను ప్రారంభించినందుకు సంతోషిస్తున్నామని ఇక్కడ రైమాండ్ , లినెన్ క్లబ్ , అరవింద్ , సియారామ్స్ , రాంరాజ్ , రూబీ వంటి బ్రాండెడ్ ఐటమ్స్ దొరుకుతాయని తెలిపారు . ప్రారంభోత్సవం సందర్భంగా అన్ని రకాల ఫాబ్రిక్స్ పై అప్ టు 20% ఆఫర్ ఉంటుందని కావున నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో కమర్తపు సరిత , 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి , కాటంనేని వీరభద్రం , కాటంనేని వనశ్రీ మరియు షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని వాజపేయి జన్మదిన వేడుకలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి 101వ జన్మదిన వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండల భాజపా అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో ఈ పెనుబల్లి మండల కేంద్రంలో 1996 సంవత్సరంలో బీజేపీ భారత తొలి ప్రధాన మంత్రి దివంగత భారత ప్రధాని అటల్ బిహారి వాచ్ పెయి 101 జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసుదన్ రావు, బీసీ మోర్చా మండల అధ్యక్షులు చెక్కిలల మంగేశ్వరరావు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్, ఎస్ టి మోర్చా మండల అధ్యక్షులు రమేశ్ సత్యనారాయణ రెడ్డీ, కార్యదర్శి కోట సుధాకర్, అంగుళూరి శ్రీనివాస చారి, భూక్యా జగదీశ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.